# బాలమిత్ర

ఏప్రిల్ - 1996






షిరిడీకి దూరంలో ఒక కుగ్రామం ఉంది. ఆ గ్రామంలో రత్తమ్మ, రంగయ్య అనే భార్యా భర్తలు నివశించేవారు. వారికి రాము, సోము అను ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. ఇద్దరికిద్దరే మంచి ఘటికులు! కానీ దైవభక్తి ఏమాత్రం లేనివాళ్ళు.

కానీ రంగయ్య, రత్తమ్మలు మాత్రం మహా భక్తిపరులు. ఎప్పుడూ పూజలూ, వ్రతాలూ చేస్తుంటారు. ముఖ్యంగా వారి ఇలవేల్పు బాబా. బాబాకి పూజలు, ప్రార్ధనలు సల్పుతుంటారు. అది రామూ, సోములకు ఎంతమాత్రం నచ్చక వెక్కిరిస్తూంటారు.

''బాబా ఏమయినా దేవుడా! మనలాంటి ˎ కదా! ఆయన ఫోటో పెట్టుకుని పూజ చేయటం ఏమిటి మీ పిచ్చికానీ'' అంటూం టారు ఎప్పుడూ.

రంగయ్య, రత్తమ్మా ''తప్పు అలా అన కూడదు. బాబా భగవంతుని స్వరూపం. ఆయనకన్నీ తెలుస్తాయి. తప్పు చేస్తే శిక్షిస్తారు. తనని పూజించకపోయినా పరవాలేదుగాని, ఏ దేవుడైనా తననుగాని, తన భక్తులనుగాని దూషిస్తే సహించలేడు. అస్తమానం బాబా దర్శనం కోసం షిరిడీకి వెళ్ళలేక ఆయన ఫోటోనే పెట్టుకుని పూజిస్తున్నాం'' అంటూ మందలిస్తుంటారు.

అదే విధంగా ఒకరోజు పూజలోనున్న తల్లినీ, తండ్రినీ పలకరించారు వాళ్ళు ''మేం స్కూలుకి వెళ్తున్నాం'' అంటూ. అయినా వాళ్ళు మాట్లాడలేదు.

అప్పుడు వాళ్ళు విసుక్కుంటూ, గొణుక్కుంటూ, ''వీళ్ళ పిచ్చి వీళ్ళకానందం'' అనుకుంటూ వెళ్ళిపోయారు.

స్కూలుకి కొద్ది దూరంలో ఉండగా రోడ్డుకి పక్కగా వున్న ఓ యింట్లోని కొబ్బరి చెట్టు మీద నుంచి కొబ్బరిబొండం ఒకటి ధబేలుమని పడింది. సరిగ్గా అది అసలు వాళ్ళ

జి. రామలక్ష్మి, హైద్రాబాద్

నెత్తిమీద పడాల్సింది. కానీ అడుగు తేడాలో పడి, వాళ్ళు బ్రతికిపోయారు. తృటిలో గండం గడిచిపోయింది. అయినా వాళ్ళు భయపడిపోయి ఏడ్చారు. చుట్టూ అందరూ మూగారు ఆ దృశ్యం చూసి.

''పాపం పిల్లలు కంగారు పడిపోయారు. భయపడినట్లున్నారు'' అంటూ వాళ్ళని ఓదార్చి ఇంటికి తీసుకువచ్చారు.

రంగయ్య, రత్తమ్మలను పిలిచి వాళ్ళని అప్ప గించి, విషయం చెప్పి, ''మీరు అదృష్టవం తులు. లేకుంటే మీ పిల్లలు మీకు దక్కేవారు కాదు. మీ పూజలే మిమ్మల్ని కాపాడాయి. ఆ బాబాయే మిమ్మల్ని రక్షించారు కడుపుశోకం కలగకుండా'' అన్నారు.

అప్పటికి పిల్లలకి కూడా బుద్ధివచ్చి, ''అవు నమ్మా! మీరు పూజలు చేస్తుంటే మేము విసు క్కుంటూ వెళ్ళినందుకు మాకు తగిన శాస్తి జరిగింది. బాబా మాకు బాగా బుద్ధి చెప్పారు. 'పూజల విలువ', 'బాబా కృప' మాకు బాగా తెలిసివచ్చింది'' అంటూ వాళ్ల తప్పుని వాళ్లు తెలుసుకొని పశ్చాత్తాప భారంతో కళ్లనీళ్లు పెట్టుకున్నారు.

ఆ తర్వాత పిల్లల్ని తీసుకుని ఒకరోజు వాళ్ళు బాబా దర్శనం చేసుకోటం కోసం షిర్డీ వెళ్లారు.

రత్తయ్య బాబాకి విషయం చెప్పి కాళ్ళమీద పడి ఏడ్చాడు ''బాబా మా కుటుంబాన్ని దుఃఖం నుంచి కాపాడారుకదా! మహానుభావా!'' అంటూ.

బాబా నవ్వి, వారందరినీ దీవిస్తూ, యిలా అన్నారు:

''భక్తులమీద ఈ 'బాబా కృప' ఎప్పుడూ ఉంటుంది. ఈ బాబాకి రక్షించడమే కాని శిక్షించడం చేతకాదు. బెంబేలుపడక హాయిగా ఉండండి. పూర్తి విశ్వాసంతో మీ భారం నామీద ఉంచండి''.

బాబా దరిచేరినా, అత్యంత ప్రీతితో కొలిచినా, నిష్కల్మషమైన భక్తితో పూజించినా ఏ ఇబ్బందులూ రావు అనటానికి ఇదొక నిదర్శనం.

